జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
సోమవారం | 7 | ఏప్రిల్, 2025 | పేజీలు 7

# యర్రా శ్రీకాంత్ మరణం పార్టీకి తీరనిలోటు



## సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి :** సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ యర్రా శ్రీకాంత్ (62 సం.లు) ఈరోజు అనగా ఆదివారం మధ్యాహ్నం తీవ్రమైన గుండెపోటుతో మధురైలో మరణించారు. పార్టీ అఖిల భారత మహాసభలలో పాల్గొనేందుకు ప్రతినిధిగా వెళ్ళిన శ్రీకాంత్ నిన్న మధ్యాహ్నం అస్వస్థతకు గురి కావడంతో మధురైలోని అపోలో ఆసుపత్రిలో జాయిన్ చేశారు. ఈ రోజు ఆదివారం మధ్యాహ్నం తీవ్రమైన గుండెపోటు రావడంతో ఆకస్మికంగా మరణించారు. వారి మరణం పార్టీకి తీరని లోటు. కామ్రేడ్ శ్రీకాంత్‌కు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు.

6 లో



- అభిజిత్ లగ్నంలో సీతారాముడికి లగ్గం
- కల్యాణ ఘట్టాలను తిలకించి పులకించిన భక్తజనం
- జీళ్ళచెరువులో ఘనంగా శ్రీవారి కల్యాణం
- భారీగా తరలివచ్చిన భక్తజనం
- పట్టు వస్త్రాలు సమర్పించిన భక్తులు





# కల్యాణం.. కమనీయం



**కూసుమంచి, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి) :** సీతారాముడి కల్యాణం వైభోపేతంగా జరిగింది. వేలాది మంది భక్తుల కనులారా తిలకిస్తుండగా జగదభి రాముడి కల్యాణం అంగరంగవైభవంగా జరిగింది.. అభిజిత్ లగ్నం, ముల్లోకాల సుముహూర్తంన సీతారాముడి పరిణయం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో స్వయంభు వెలిసిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలోని కల్యాణ మండపం వద్ద సీతారాములోరి కల్యాణంను అర్చకులు ఘనంగా జరిపించారు. దేవాలయ చైర్మన్ ముద్రబోయిన నాగలక్ష్మి-సత్యనారాయణ, పాలకమండలి, దేవదాయశాఖ ఆధ్వర్యంలో సీతారామచంద్రస్వామి కల్యాణ వేదుకలోను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుక చూసేందుకు మండలంలో పాటు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన భక్తులు తరలివచ్చారు. దీంతో జీళ్ళచెరువు గ్రామంలోని రాములోరి కల్యాణ మండపం భక్తజన సందోహంతో నిండిపోయింది. అంగరంగ వైభవంగా సాగిన శ్రీ సీతారాముల వారి కళ్యాణాన్ని తిలకించిన భక్తులు పులకించి పోయారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం సివిల్ జడ్జి కుటుంబ సమేతంగా హాజరైయ్యారు. కూసుమంచిలోని రామాలయం ఆలయంలో ఆదివారం భక్తుల జయ జయ ద్వానాలు, మంగళ వాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ సీతారాముల కళ్యాణం కనుల పండువగా జరిగింది. చుట్టుప్రక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆ తర్వాత ఆరాధ్య దైవమైన శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణాన్ని కనులారా చూసేందుకు కూసుమంచి రామాలయానికి చేరుకున్నారు. ఉదయం 10 గంటలకు ప్రధాన ఆలయం నుంచి సీతారాములతో పాటు లక్ష్మణుడు పల్లకిలో కళ్యాణ మండపానికి బయలుదేరగా భక్తుల కోలాటాలు భజనలు మంగళ వాయిద్యాల నడుమ కళ్యాణ మండపానికి చేర్చారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులతో కలిసి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయాన్ని సందర్శించిన ఎంపీ వద్దిరాజు



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీ, కుటుంబ సభ్యులతో కలిసి భద్రాచలం (భద్రాద్రి) శ్రీసీతారామచంద్రస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.ఎంపీ రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీ, కూతురు డాక్టర్ గంగుల గంగాభవాని,పెద్దన్న వద్దిరాజు కిషన్ కూతురు-అల్లుడు సునీత-డాక్టర్ జే.ఏన్.వెంకట్ ,మనవళ్లు గంగులసనవ్,గంగుల సౌరవ్ లతో కలిసి ఆదివారం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయాన్ని సందర్శించి తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వేద పండితులు ఎంపీ రవిచంద్రను శాలువాతో సత్కరించి,ఆయనకు, కుటుంబ సభ్యులకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు పలికారు.

# ఎలా ఉన్నారు? బాగా చదువుకుంటున్నారా?



వైరా గర్ల్స్ రెసిడెన్షియల్ విద్యార్థినీలతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

వైరా గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆకస్మికంగా పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి

విద్యార్థినీలతో ప్రత్యేకంగా సమావేశం... భోజనం చేసిన డిప్యూటీ సీఎం

బోధన తీరు, వసతులు, మెస్ నిర్వహణ, మెనూ మెయింటినెన్స్ పై విద్యార్థినీలతో ముచ్చటించిన డిప్యూటీ సీఎం

## యర్రా శ్రీకాంత్ మృతి పట్ల మాజీ ఎంపి నామ విచారం



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం జిల్లా సీపీఎం పార్టీ సీనియర్ నాయకుడు యర్రా శ్రీకాంత్ ఆకస్మిక మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు విచారం వ్యక్తం చేశారు. యర్రా శ్రీకాంత్ మరణ వార్త తెలసిన నామ ఆదివారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. తన రాజకీయ జీవితంలో క్రమశిక్షణ, నిబద్ధతతో ముందుకెళ్లిన నాయకుడు శ్రీకాంత్ అని నామ పేర్కొన్నారు. సీపీఎం సిద్ధాంతాలకు అంకితభావంగా పని చేస్తూ ఖమ్మం త్రీ టౌన్ ప్రజల సమస్యలపై పోరాడుతూ, వాటి పరిష్కారానికి ఎప్పుడు ముందు వుండేవారు అని తెలిపారు. శ్రీకాంత్ మరణం బాధాకరమని ఆయన అత్మకు శాంతి చేకూరాలని, ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు.

## ఎంపీ వద్దిరాజు సంతాపం...

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి)** సీపీఐ (ఎం) సీనియర్ నాయకుడు యర్రా శ్రీకాంత్ అకాల మృతి పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. తమిళనాడులోని మధురైలో జరుగుతున్న పార్టీ సమావేశాలకు హాజరైన సందర్భంగా శ్రీకాంత్ గుండెపోటుకు గురై అకాల మృత్యువుకు లోనయ్యారని తెలిసి ఎంపీ రవిచంద్ర దిగ్భ్రాంతి చెందారు.సీపీఎం ఖమ్మం నగర శాఖ కార్యదర్శిగా, కార్మిక నాయకుడిగా పేదలు,బడుగు బలహీన వర్గాలు,కార్మికుల పక్షాన శ్రీకాంత్ ఎన్నో ఉద్యమాలు చేశారని ఎంపీ రవిచంద్ర తన సంతాప సందేశంలో పేర్కొన్నారు.తనకు శ్రీకాంత్ సన్నిహిత మిత్రుడని, నమ్మిన సిద్ధాంతం కోసం కడదాక కట్టుబడి ఉన్న మంచి నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు.ఆయన కుటుంబ సభ్యులకు ఎంపీ వద్దిరాజు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## శ్రీకాంత్ మరణం పార్టీకి తీరని లోటు

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సన్మతరావు

**కూసుమంచి, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి) :** సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ అకాల మరణం సిపిఎం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మతరావు అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన స్టడీ సర్కిల్ లో పాల్గొన్నా ఆయన మాట్లాడుతూ...సిపిఎం పార్టీ 24 జాతీయ మహాసభల్లో ప్రతినిధిగా హాజరైన పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ మృతి పార్టీకి తీరనిలోటని ఆయన అన్నారు. ముఖ్యంగా ఖమ్మం టౌన్ లో ప్రజలతో మమేకమైన పని చేసిన వ్యక్తిగా నిత్యం ప్రజలను అంటపెట్టుకొని పనిచేసిన వ్యక్తిగా శ్రీకాంత్ ఉన్నారు అలాంటి కామ్రేడ్ అకాలగా మరణించడం పార్టీకి తీవ్ర నష్టాన్ని కలుగజేసింది శ్రీకాంత్ గారి ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఎర్ర శ్రీకాంత్ కి జోహార్లు అర్పిస్తూ సంతాపం ప్రకటించారు .ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బిక్కసాని. గంగాధర్ రావు, తాళ్ళూరి. వెంకటేశ్వరరావు, మూడు గన్యా నాయక్, మండల కమిటీ సభ్యులు, నెల్లూరి. వెంగళ్ళరావు యస్ వేణు పాల్గొన్నారు.




# ఘనంగా భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ నున్నా రవికుమార్

**ఖమ్మం ప్రతినిధి,(ప్రజా జ్యోతి)** పాలేరు నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో జెండా ఆవిష్కరణ చేసిన భారతీయ జనతా పార్టీ నాయకులు పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ నున్నా రవికుమార్ పాలేరు నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు కూసుమంచి నేలకొండపల్లి మండలాల్లో పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కోక్య తండా ముఠాపురం గ్రామాల్లో జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ అని అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీ భారతీయు జనతా పార్టీ, తెలంగాణ రాష్ట్రంలో 44 లక్షల పైన సభ్యత్వాలు కలిగిన భారతీయ జనతా పార్టీ సంస్థాగతంగా ప్రజల సమస్యలపై బలమైన ఉద్యమాలు చేసే రాజకీయ పార్టీ అని ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత దేశ భవిష్యత్తు కోసం భావితరాల కోసం అనేక ప్రజాహిత కార్యక్రమాలు చేస్తున్నటువంటి పార్టీ భారతీయ జనతా పార్టీ 2047 నాటికి ప్రపంచంలోనే నెంబర్ వన్ గా అత్యున్నతమైనటువంటి స్థానాన్ని భారత దేశం ఉండబోతుందని వికసిత్ భారత్ అనే నినాదం తో ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచనలు భావి భారత పౌరులకు ఒక గొప్ప వరం జాతీయ నాయకులు ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ పొంగులేటి సుధాకర్ రెడ్డి నాయకత్వంలో ఖమ్మం జిల్లాలో భారతీయ జనతా పార్టీ లక్షకు పైగా సభ్యత్వాలు పొంది బలమైన రాజకీయ పార్టీగా అవతరించిందని అన్నారు. భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ జెండా కాషాయ జెండా కమల వికాసం జరుగుతుందని స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తుందని



మోసపూరిత హామీలు, అమలు కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలను మోసం చేశారని తెలంగాణ ప్రజలు తీవ్ర ఆగ్రహం తోటి ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారు ప్రజలు అటువంటి సందర్భంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా భారతీయ జనతా పార్టీ పక్షాన ప్రజలు నిలబడతారని అన్నారు ఈ కార్యక్రమంలో అనేకమంది టిఆర్ఎస్ పార్టీ ఇతర పార్టీల నుంచి భారతీయ జనతా పార్టీలో చేరారు భానోత్ సైదా నాయకత్వంలో 25 కుటుంబాలు భారతీయ జనతా పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి హత్యానాయక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గడ్డం వెంకటేశ్వర్లు స్థానిక నాయకులు మహేందర్ నాయక్, నరేష్, గుండా ఉపేందర్ రెడ్డి బద్ద వెంకటరెడ్డి దాసరి వెంకటేశ్వర్లు భూక్య ఉదయ్ వెంకన్న అనేకమంది భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 24వ డివిజన్లో బిజెపి ఆవిర్భావ దినోత్సవం

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం నగరంలోని 24వ డివిజన్ లో బిజెపి జిల్లా నాయకులు రుద్ర ప్రదీప్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించిన బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు . బిజెపి సీనియర్ నాయకులను సన్మానించిన జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరావు ఈ కార్యక్రమంలో డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, నెల్లూరు కోటేశ్వరరావు, మాట్లాడుతూ బిజెపి నాయకులకు కార్యకర్తలకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేస్తూ పార్టీ కోసం సిద్ధాంతం కోసం ఫలితం ఆశించకుండా అనేక సంవత్స రాలుగా కష్టపడుతున్న బిజెపి సీనియర్ నాయకులు గంట్యాల విద్యాసాగర్ దుద్దుకూరు వెంకటేశ్వర్ రావు కి అర్కార శ్రీరామారావు కి ఒక్క లంక సుబ్ర హ్మణ్యం కి డోకుపర్తి రవీందర్ నీ, మందటపు సుబ్బారావు ని సన్మానించడం మా అదృష్టంగా భావిస్తున్నాము అని అన్నారు. అనేకమంది త్యాగాలు చేసి సిద్ధాంతం కోసం పనిచేసి అమరులైనారు త్యాగాల ఫలితమే ఈరోజు అది కారంలోకి వచ్చి పేద ప్రజలకి మంచి చేయడం జరుగుతుంది అమరులైన వారందరినీ ఆదివారం స్మరించుకోవటం మన బాధ్యత అని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా వచ్చేది బిజెపి ప్రభుత్వమే అని పేద



లకు మంచి చేయడమే లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయ కులు శ్యామ్ రాథోడ్,జ్వాలా నరసింహారావు, కొలిపాక శ్రీ దేవి, మంద సరస్వతి పమ్మి అనిత విజయ రెడ్డి గడిల నరేష్ , కుమిలి శ్రీనివాస్, మందడపు దిలీప్ రెడ్డి ,బండ్ల రీగన్ ప్రతాప్ , డీకొండ శ్యామ్,నాగమణి నీలిమ దార్న శంకర్ మోరం కిరణ్ కుమార్,రుద్ర ప్రతాప్ ,వెగ్గలం జగదీష్ గారు, మోహన్ నాయక్ , రేఖ సత్యనారాయణ యాదవ్ పాల్గొన్నారు.

# బహుమతుల ప్రధానోత్సవం

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని స్ఫూర్తి షటిల్ అసోసియేషన్ ఎస్ఎస్పి గ్రౌండ్ వారి ఆధ్వర్యంలో ఏప్రియల్ 5, 6 తేదీల్లో షటిల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో 52వ డివిజన్ కార్పొరేటర్ బుర్రి వెంకట కుమార్ మాట్లాడుతూ 1908 ఏప్రిల్ 5 న బీహార్లో జన్మించిన జగ్జీవన్ రామ్ చిన్నతనం నుండి ఆదర్శభావాలతో నాయకత్వ లక్షణాలను పునికి పుచ్చుకొని అంటరాని తనానికి వ్యతిరేకంగా సమానత్వం కోసం పోరాడి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనే అనంతరం ఏర్పడిన మొట్టమొదటి క్యాబినెట్లో మంత్రిగా పనిచేసే 40 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో భారత ఉప ప్రధానిగా వ్యవసాయ రక్షణ కార్మిక రైల్వే తదితర శాఖలను సమర్ధవంతంగా నిర్వహించారని తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రథమ బహుమతి పొందిన మందుల ఉపేందర్, ఎస్.కె.



వహీద్, పతాని గోపి మరియు ద్వితీయ బహుమతి పొందిన శరత్, కిన్నెర లక్ష్మణ్, సుభహాన్ లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నర్ర రమేష్ పి ఆర్ టి యు అర్బన్ మండలం అధ్యక్షుడు గుడిపూడి శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు హుస్సేన్ క్రీడాకారులు బి రాజేందర్ ఎస్.కె సుభాన్, రఘు, మేడ వెంకటేశ్వరరావు ఉప్పల రమేష్, చిన్న లక్ష్మణ్, మాన్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రాములోరి కల్యాణం

### అభిజిత్ లగ్నంలో సీతారాముడికి లగ్గం

### కల్యాణ ఘట్టాలను తిలకించి పులకించిన భక్తజనం

### జీళ్ళచెరువులో ఘనంగా శ్రీవారి కల్యాణం

### భారీగా తరలివచ్చిన భక్తజనం

### పట్టు వస్త్రాలు సమర్పించిన భక్తులు



**కూసుమంచి, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి) :** సీతారాముడి కల్యాణం వైభోపేతంగా జరిగింది. వేలాది మంది భక్తుల కనులారా తిలకిస్తుండగా జగదభి రాముడి కల్యాణం అంగరంగవైభవంగా జరిగింది.. అభిజిత్ లగ్నం, ముల్లోకాల సుముహూర్తంన సీతారాముడి పరిణయం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో స్వయంభు వెలిసిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలోని కల్యాణ మండపం వద్ద సీతారాములోరి కల్యాణంను అర్చకులు ఘనంగా జరిపించారు. దేవాలయ చైర్మన్ ముద్రబోయిన నాగలక్ష్మి-సత్యనారాయణ, పాలకమండలి, దేవదాయశాఖ ఆధ్వర్యంలో సీతారామచంద్రస్వామి కల్యాణ వేడుకలోను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుక చూసేందుకు మండలంలో పాటు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన భక్తులు తరలివచ్చారు. దీంతో జీళ్ళచెరువు గ్రామంలోని రాములోరి కల్యాణ మండపం భక్తజన సందోహంతో నిండిపోయింది. అంగరంగ వైభవంగా సాగిన శ్రీ సీతారాముల వారి కళ్యాణాన్ని తిలకించిన భక్తులు పులకించి పోయారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం సివిల్ జడ్జి కుటుంబ సమేతంగా హాజరైయ్యారు. కూసుమంచిలోని రామాలయం ఆలయంలో ఆదివారం భక్తుల జయ జయ ద్వానాలు, మంగళ వాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ సీతారాముల కళ్యాణం కనుల పందువగా జరిగింది. చుట్టుప్రక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆ తర్వాత ఆరాధ్య దైవమైన శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణాన్ని కనులారా చూసేందుకు కూసుమంచి రామాలయానికి చేరుకున్నారు. ఉదయం 10 గంటలకు ప్రధాన ఆలయం నుంచి సీతారాములతో పాటు లక్ష్మణుడు పల్లకిలో కళ్యాణ మండపానికి బయలుదేరగా భక్తుల కోలాటాలు భజనలు మంగళ వాయిద్యాల నడుమ కళ్యాణ మండపానికి చేర్చారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ చల్లని నీరు, మజ్జిగ పంపిణీ

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి)** రాములోరి కళ్యాణానికి వచ్చే భక్తుల దాహార్తి తీర్చేందుకు చల్లనిత్రాగు నీరు,మజ్జిగ పంపిణీ చేసిన ముస్లిం సోదరులు.మత సామరస్యాన్ని చాటుతూ హిందూ ముస్లిం భాయి భాయి అంటూ గత కొన్ని ఏళ్ళుగా ఈ కార్యక్రమాన్ని చేపడుతూ సమాజానికి మంచి సందేశాన్ని అందిస్తున్నారు. నగరంలోని 42 వ డివిజన్ నిజాంపేట్ మైనార్టీ యూత్ ఆధ్వర్యంలో శ్రీరామ భక్తులకు మజ్జిగ,మంచినీరు పంపిణీ చేశారు.వేసవి కాలంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో భక్తులు ఇబ్బంది పడకుండా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భద్రాచలంలో నిర్వహిస్తామని, ఈ సంవత్సరం నిజాంపేట వైరా రోడ్ నందు నిర్వహించామని అన్నారు.మజ్జిగ పంపిణీలో రామభక్తులు పాల్గొని మజ్జిగను సేవించి ఆనందం వ్యక్తం చేశారని అదే విధంగా దేశంలో ప్రజలందరూ కూడా ప్రతి సంవత్సరం కలిసి మెలిసి కుల మతాలకు అతీతంగా ఆనందంగా




పండగలు జరుపుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో యాకూబ్,షకీల్, ఇమ్రాన్, జావేద్, అబ్బాస్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీదాసాంజనేయ స్వామి దేవాలయం కనుల పండగ శ్రీసీతారాముల కల్యాణం

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి)** శ్రీదాసాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణం మహోత్సవం అంగ రంగ వైభవంగా , కనుల పండగ రిక్కబజార్ కమిటీ ఆధ్వర్యంలో 108 జంటలతో ఒకే వేదిక మీద అర్చకులు నల్లాన్ చక్రవర్తుల , జనార్ధనా చార్యులు వారిచే చేయించడం జరిగిందని ఈ



కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర మేయర్ పునుకొల్లు నీరజ – రామబ్రహ్మం దంపతులు పాల్గొన్నారు అని అన్నారు. స్వామివారి ముత్యాల తలంబ్రాలు శ్రీదాసాంజనేయ స్వామి దేవాలయం కమిటీ అధ్యక్షుడు ప్రతాపని నర్సింహారావు ఇంటి దగ్గర నుండి ఊరేగింపుగా వేదిక దగ్గరకు తీసుకు వెళ్లడం జరిగింది. కార్యక్రమంలో గన్నారపు నాగేశ్వర రావు,



ప్రతాపని వెంకటేశ్వర్లు, యక్కల వెంకటేష్, సూర విష్ణు, దేవరశెట్టి గణేష్, దేవిశెట్టి మహేష్, రంగా భానుమూర్తి, కుంచపర్తి ప్రవీణ్, అతిమాముల శ్రీనివాస్, ఈగల రాజు, మధు, ప్రతాపని శైలజ, సత్యవాణి, రాజ్యలక్ష్మి, దేవరశెట్టి శైలజ, కవిత, దీప, ప్రసన్న, భవాని భక్తులు పాల్గొన్నారు. సుమారుగా 5000 మందికి అన్న ప్రసాదం అందించడం జరిగింది.

# అన్నారుగూడెంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

### కమిటీ చైర్మన్ దుగ్గినేని సత్యమయ్య ఆధ్వర్యంలో

### మహా అన్నదానం

### పీటలపై కూర్చున్న భూమా శ్రీను, లక్ష్మీ దంపతులు

**తల్లాడ, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి న్యూస్) :** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణం శ్రీరామనవమి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని నిమ్మగూడెంలో సవళ్ళ వద్ద ఉన్న రాములవారి దేవాలయంలో ఈ వేడుకలు వైభవంగా జరిగాయి. దేవాలయ ఆలయ కమిటీ చైర్మన్ దుగ్గినేని సత్యమయ్య ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పీటలపై భూమా శ్రీను, లక్ష్మీ దంపతులు కూర్చున్నారు. పూజారి ప్రత్యేక పూజలు చేసి కల్యాణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన నాయకులు, మహిళలు హాజరై కళ్యాణాన్ని వీక్షించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, నాయకులు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో



ఆలయ కమిటీ సభ్యులు కొమ్మినేని చలపతిరావు, పొన్నం వెంకటేశ్వర్లు, దిరిశాల శ్రీను, బట్టు రాములు, గుమ్మా నరేష్, నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు దొడ్డ చిన్న శ్రీనివాసరావు, పొన్నం కృష్ణయ్య, తుమ్మలపల్లి రమేష్, గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, మారెళ్ళ దేవేంద్రరావు, దుగ్గినేని వెంకటయ్య, సూదా హనుమంతరావు, చింతల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# రామ భక్తుల సేవలో త్రివేణి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** గత పుష్కరకాలంగా భద్రాచలంలో శ్రీరామనవమి వేడుకలు సందర్భంగా త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థలు భక్తులు దాహార్తిని తీర్చడం కోసం తమ వంతు కృషి చేస్తున్నాయి. డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ రామభక్తులకు సేవ చేయడం సాక్షాత్తు శ్రీరాముడికి సేవ చేయడం గానే మేమందరం భావిస్తున్నామని అన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా భక్తుల కోసం భద్రాచలం బస్టాండ్లో డిపో ఆర్ఎంఓ సరిరామ్ చేతుల మీదుగా ప్రారంభించిన మజ్జిగ, మంచినీటి ప్యాకెట్ల వితరణ కేంద్రం ద్వారా అలాగే రామాలయం దగ్గరలో ప్రారంభించబడిన కేంద్రంలోనూ మజ్జిగ, మంచినీటి ప్యాకెట్లు వితరణ జరిగింది.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దాదాపు 50 వేల మజ్జిగ ప్యాకెట్లు, 50 వేల మంచినీటి ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉడత



భక్తిగా భక్తులకు సేవ చేసుకోవడం ఆ శ్రీరామచంద్రుడు తమకు ఇచ్చిన ఓ చిరు అవకాశం గా భావిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ,త్రివేణి పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, బాబురావు ,శ్రీకాంత్ ,నరేష్ మరియు బోధన బోధనేతర సిబ్బంది పాల్గొని శ్రీరాముని సేవలో తరించారు.

# శాంతినగర్ లో మెరిసిన మరో ఆణిముత్యం కోట తేజశ్రీ





**కల్లూరు, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి) :** ఖమ్మం జిల్లా కల్లూరు మండలం, కల్లూరు శాంతినగర్ కి చెందిన కోట నాగేశ్వరరావు సీతారావమ్మ రెండవ కుమార్తె కోట తేజశ్రీ పంజాబ్ నేషనల్ బ్యాంక్ అగ్రికల్చర్ ఫీల్డ్ ఆఫీసర్ గా నియామకం పొందారు.విద్యార్థి దశలోనే కోట తేజశ్రీ ఎందరో ఆదరాభిమానాలు పొంది చదువులో ఎప్పుడు ముందు ఉండేదని ఒకటి నుంచి పదవ తరగతి వరకు ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు విద్యను అభ్యసించిందని అలాగే ఇంటర్మీడియట్ విజయవాడలోని శ్రీ చైతన్య కళాశాల నందు ఇంటర్ పూర్తి చేసి, అగ్రికల్చర్ బీఎస్సీ (ఏజీబీఎస్సీ) ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ హైదరాబాద్ లో పూర్తి చేసిందన్నారు.అగ్రికల్చర్ ఎమ్మెస్సీ మహాత్మా పూలే అగ్రి విద్యాపీట్ విశ్వవిద్యాలయంలో పూర్తి చేశారు.ఇండియన్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్స్ (ఐబీపీఎస్) ను గత సంవత్సరం డిసెంబర్లో ప్రిలిమ్స్ బ్యాంకింగ్ విధానంలో జరగగా,ఈ సంవత్సరం జనవరిలో మెయిన్స్ అగ్రికల్చర్లో ఉత్తీర్ణత పొందింది.అందుకుగాను ఫిబ్రవరిలో తేజశ్రీకి ఇంటర్వ్యూ నిర్వహించగా బ్యాంకింగ్ అలాగే అగ్రికల్చర్ సంబంధించిన విషయాల్లో దీటుగా సమాధానాలు ఇచ్చి సెలక్షన్ పొందారు.అలాగే ఏప్రిల్ మొదటి వారంలో రిజల్ట్ రాగా పంజాబ్ నేషనల్ బ్యాంక్ అగ్రికల్చర్ ఫీల్డ్ ఆఫీసర్ గా ఉద్యోగం పొందారు. తేజశ్రీ తండ్రి రిటైర్డ్ బిఎస్ఎఫ్ ఉద్యోగిగా పదవీ విరమణ పొంది ఉన్నారు.తల్లి గృహిణిగా ఉన్నారు. మేనమామ ఖమ్మంపాటి ప్రకాష్ ఇంటి వద్ద మీడియా సమావేశం ఏర్పాటు చేయగా పలువురు రాజకీయ నాయకులు శాంతినగర్ పెద్దలు,యువకులు కోట తేజశ్రీని ఘనంగా సన్మానించారు.బాల్య దశలోని పూర్తిగా అమ్మమ్మ ఇంటి వద్ద నుండే చదువుతూ బంధుమిత్రుల ఆదరాభిమానాలు పొంది బాబాయి, మేనమామ అండదండలతో ఉన్నత చదువులు చదివి సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగం సాధించానని,నా భవిష్యత్తుకు పునాది బాటలు వేసిన వారందరినీ నేను ఎన్నటికీ మర్చిపోనని ఈ సందర్భంగా తేజశ్రీ అన్నారు.

**క్రీస్తు సంఘం ప్రార్థన మందిరంలో తేజశ్రీకి సన్మానం**

శాంతినగర్ లోని క్రీస్తు సంఘం ప్రార్థనా మందిరంలోని పాస్టర్ గుర్రాల సత్యానందం అధ్యక్షతన జరిగిన తేజశ్రీ సన్మాన కార్యక్రమం లో భాగంగా పంజాబ్ నేషనల్ బ్యాంక్ అగ్రికల్చర్ ఆఫీసర్ గా ఉద్యోగం పొందినందుకు గాను పాస్టర్ సత్యానందం దంపతులు తేజశ్రీని ఘనంగా పూలమాలతో శాలువా కప్పి సన్మానించారు. శాంతినగర్ లోని మరో ఆణిముత్యం మెరిసిందని ఈ సందర్భంగా పాస్టర్ సత్యానందం అన్నారు.కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు ఎవరైనా అధిరోహించగలరని అందుకు తల్లిదండ్రుల తోడ్పాటు,విద్యార్థుల క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చంద్రరావు, మాజీ జెడ్పిటిసి లక్కినేని రఘు,మాజీ ఎంపీటీసీ కొండూరి కిరణ్,మాజీ వార్డు సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయులు గుర్రాల సుధీర్ కుమార్,శాంతినగర్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు ఖమ్మంపాటి వీరస్వామి, శ్రీనివాసరావు,కనకపూడి జయరాజు,ఎమ్మార్పీఎస్ నాయకులు సంగెపు రామకృష్ణ, ఆదూరి కిరణ్,పెద్దలు గద్దల శ్రీరాములు ఖమ్మంపాటి బాబురావు,నాగరాజు, నాగేశ్వరరావు (ఆర్టిసి) మోదుగు రమేష్,రావూరి సీతారాములు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు మండలంలో.. సీతారాముల కల్యాణానికి హాజరైన మట్టా



**కల్లూరు, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి) :** శ్రీరామనవమి సందర్భంగా కల్లూరు మండలంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొని అన్నదానం,మజ్జిగ పంపిణీ కార్యక్రమాలను ప్రారంభించారు. మండలంలోని యర్రబోయినపల్లి, పెద్ద కోరుకొండి చిన్న కోరుకొండి పేరువంచ వాత్యా నాయక్ తండ కల్లూరు పట్టణంలో గల వివిధ దేవాలయాల్లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా భక్తులతో కలిసి పూజా కార్యక్రమంలో,అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని నియోజకవర్గ ప్రజలకు శ్రీరామ నవమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో కల్లూరు,సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,దోమ ఆనంద్,కల్లూరు పట్టణం, మండలం,గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.



# కనుల పండుగగా రాములోరి కళ్యాణం

**సత్తుపల్లిద, ఏప్రియల్ 6 (ప్రజా జ్యోతి):** కనుల పండుగగా రాములోరి కళ్యాణం పట్టణ, మండలం రామాలయాలు, దేవుని ఆలయాల్లో అంగరంగ వైభవంగా సీతారామ కళ్యాణం మహోత్సవం ఘనంగా ఆదివారం నిర్వహించారు. పట్టణంలోని శ్రీ కోదండ రామాలయం,జలగం నగర్, మెట్ట ఆంజనేయస్వామి ఆలయం,కాకర్లపల్లి రోడ్డు శ్రీ వెంకటేశ్వర ఆలయం, మండల పరిధిలోని బుగ్గపాడు,కాకర్లపల్లి, రామానగరం,గంగారం ఆయా గ్రామాల్లో స్వామివారి కల్యాణం నిర్వహించారు. భక్తులు పీటలపై కూర్చొని అభిషేకాలు జరిపించి, కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తిశ్రద్ధలతో జైశ్రీరామ్ అనుకుంటూ కళ్యాణాన్ని తిలకించారు. రేజర్ల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఉపన్యాసరత్న శ్రీమాన్ చక్రవర్తుల రామకృష్ణ మాచార్య స్వామి ఆధ్వర్యంలో విశ్వక్సేన ఆరాధన పుణ్య ఆవాచనం రక్షాబంధనలో సీతారామ చంద్ర స్వామికి జీలకర్ర బెల్లం పెట్టి కళ్యాణాన్ని జరిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ జీవితానికి దగ్గరగా వచ్చినటువంటి అవతారం శ్రీరామ అవతారం అని రాముడు పరిపూర్ణమైన మానవుడగా, తన నడవడిక ద్వారా ఆచరించి చూపించాడని అంతమాత్రాన ఆయన కేవలం మానవుడు కాదు సాక్షాత్తు శ్రీమన్నారాయణ యొక్క అవతారమని, అందుకోసం అనేక దేవాలయాల్లో శ్రీమన్నారాయణ గా భావించి అత్యుత్త గోత్రంతో సీతమ్మను లక్ష్మీదేవిగా చాలామృత గోత్రం తోటి ప్రవర చెబుతారు అని తెలియజేశారు. అదేవిధంగా మేడిశెట్టి వారి పాలెం రోడ్ దగ్గర బొడ్డు రాయి ప్రతిష్ట సందర్భంగా తెలంగాణ ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వ విజయబాబు రూ.25000 విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ భక్తులు,పూజారులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# రన్ ఫర్ జీసస్ పోస్టర్ ఆవిష్కరణ

## క్రైస్తవుల ఐక్యతను చాటి చెబుదాం

## మనుషులు పరమత సహనం కలిగి ఉండాలి



**కల్లూరు, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి) :** క్రైస్తవుల ఐక్యత చాటి చెప్పవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని అసోసియేషన్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ పి ఎనోష్ కుమార్ అన్నారు.ఆదివారం పట్టణములో టిజిఎం వర్షిప్ సెంటర్ నందు రన్ ఫర్ జీసస్ వాల్ పోస్టర్ను రాష్ట్ర అధ్యక్షులు ఎనోష్ కుమార్,ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు టి నిర్మల్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి దర్నాసి బాలరాజు తో కలసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వ మానవాళి పాపమును పరిహరించడానికి ప్రభువైన యేసుక్రీస్తు వారు కల్వరి సిలువలో మరణించి తిరిగి లేచుట ద్వారా శుభప్రదమైన నిరీక్షణ మానవాళికి అనుగ్రహించబడిందని అన్నారు.ఏసుక్రీస్తు వారి బోధలు ప్రేమ,సంతోషం,సమాధానం తెలియజేసేవిగా ఉన్నాయని అన్నారు. మనుషులందరూ ఆ బోధలు అనుసరించుట ద్వారా సంఘంలో,సమాజంలో ప్రేమ, సంతోషము,సమాధానం కలిగి ఉండడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.సమాజంలో మనుషులందరూ పరమత సహనం కలిగి ఉండాలని కోరారు.మతాల పేరట జరుగుతున్నటువంటి దాడులు, అరాచకాలు ప్రజలం దరూ ముక్తకంఠంతో ఖండించవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. మతాలను అడ్డుపెట్టుకొని సమాజంలో అరాచకాలు సృష్టించే వారిని ఖండించవలసిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు.సమాజంలో శాంతి సౌభ్రాతృత్వము వెల్లివెరిసే విధంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని కోరారు.మండలంలో ఉన్న క్రైస్తవ ప్రజలు,సంఘ నాయకులు,మత పెద్దలు, బోధకులు అందరు ఈనెల 19న జరిగే రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమములో మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు,మండల అధ్యక్షులు ఎబినేజర్,టి.సంజీవరావు,జాన్ పరం జ్యోతి, దయాకర్, మహేష్, తిమొతి, సుందర్ రాజు, జీవన్ కుమార్, రాజశేఖర్, ఎసోబు పలువురు పాల్గొన్నారు.

# రమణమ్మను పరామర్శించిన ఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు..

**తల్లాడ, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి న్యూస్) :** తల్లాడ పట్టణానికి చెందిన మట్టమ్మ హోటల్ అధినేత సరికొండ రమణమ్మను తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి కమిటీ చైర్మన్ మువ్వా విజయబాబు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా రమణమ్మ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎంపీపీ సరికొండ లక్ష్మీ పద్మావతిని, నాయకులు సరికొండ అప్పలరాజు ను ఆప్యాయంగా పలకరించి కొద్దిసేపు మాట్లాడారు. అనంతరం శ్రీరామనవమి సందర్భంగా తీర్థప్రసాదాలను స్వీకరించారు.



స్వర్గీయ సరికొండ వీరంరాజుకు, మువ్వా విజయ బాబుకు స్నేహపూర్వ సంబంధం ఉండటంతి ఆ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అప్పలరాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన సీతారాముల కళ్యాణం



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 6, ప్రజా జ్యోతి :** దాంపత్య జీవితానికి కుటుంబ సభ్యుల మధ్య సఖ్యత, అన్నదమ్ముల మధ్య బంధం ఇలా చెప్పుకుంటూ పోతే మానవ జీవితం సార్ధకతం కావాలంటే సీతారాములు లాంటి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని వేద పండితులు ఎందరో మహానుభావులు చెప్తుంటారు. శ్రీరామనవమి సందర్భంగా తిరుమలాయపాలెం మండల పరిధిలోని గ్రామాలలో ఎంతో ఘనంగా సీతారాముల కళ్యాణం నిర్వహించారు. కుల మతాలకు రాజకీయాలకు అతీతంగా ఆద్యంతం భక్తిపార్వశంతో ప్రజలు సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. దమ్మాయిగూడెం గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు రాజకీయాలకు అతీతంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉన్నం రాజశేఖర్ భాను దంపతులు, ఆలస్యం నాగేశ్వరావు విజయ దంపతులు, వీరెల్లి రమేష్ రేవతి దంపతులు సీతారాముల కల్యాణాన్ని పీటల మీద కూర్చొని వేద పండితుల చేతుల మీదుగా కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. మొదట గ్రామంలో సీతారాముల దేవత విగ్రహాలను విడిదింటి నుండి మేళ్ల తాళాలు, మంగళ వాయిద్యాలు మధ్య కళ్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చి కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల నాయకులు ఉన్నం రాజశేఖర్ మాట్లాడుతూ దమ్మాయిగూడెం గ్రామంలో సీతారాముల కళ్యాణం కులమతాలకు రాజకీయాలకు అతీతంగా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఆ సీతారాముల దీవెనలతో గ్రామ ప్రజలు మండల ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. సీతారాముల కళ్యాణం అనంతరం భారీ అన్నదానాన్ని నిర్వహించారు. సాయంత్రం దమ్మాయిగూడెం పురవీధులలో ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. మండల పరిధిలోని గ్రామాలలో ఎలాంటి ఘర్షణ వాతావరణం లేకుండా స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బత్తుల రమేష్, దొండేటి రాజు, వేంపల్లి సైదులు గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలు హాజరై కళ్యాణాన్ని తిలకించారు.

# యర్రా శ్రీకాంత్ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన తమ్మినేని, రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ యర్రా శ్రీకాంత్ (62 సం.లు) ఈరోజు అనగా ఆదివారం మధ్యాహ్నం తీవ్రమైన గుండెపోటుతో మధురైలో మరణించారు. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.సుదర్శన్‌రావు మధురైలోని అపోలో హాస్పిటల్‌కి వెళ్ళి యర్రా శ్రీకాంత్ మృత దేహాన్ని సందర్శించి, పార్టీ జెండా కప్పి నివాళు లర్పించారు. శ్రీకాంత్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎం.సాయిబాబు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, జ్యోతి, బండారు రవికుమార్, పాలడుగు భాస్కర్, ఎం.డి.జహంగీర్, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్ డి.జి.నర్సింహారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు మాదాల భారతి, సుధాకర్‌రెడ్డి, నల్గొండ జిల్లా సెక్రటరీ వీరారెడ్డి, సూర్యాపేట జిల్లా సెక్రటరీ నాగార్జునరెడ్డి, సిద్దిపేట జిల్లా కార్యదదర్శి మల్లారెడ్డి, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, కొత్తగూడెం జిల్లా కార్యదదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, ఎస్.ఎఫ్.ఐ. రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, నవ



తెలంగాణ ఖమ్మం జిల్లా మేనేజర్ ఎస్.డి.జావీద్, ఖమ్మం జిల్లా నాయకులు దొంగల తిరుపతిరావు, నవీన్‌రెడ్డి, మడుపల్లి గోపాల్‌రావు, వూరడి సుదర్శన్‌రెడ్డి, నంద్ర ప్రసాద్, సీనియర్ నాయకులు చింతలచెర్వు కోటేశ్వరరావు, బోనకల్ పార్టీ కార్యదర్శి కిలారు సురేష్ వున్నారు.

# టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్‌లో వైభవంగా సీతారామయ్య కళ్యాణ వేడుక





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** శ్రీ రామ నవమి సందర్భంగా ఈ రోజు ఖమ్మం నగరం వీ.డీ.ఓ స్ కాలనీ టి ఎన్ జి ఓ ఎస్ ఫంక్షన్ హాల్ లో శ్రీ సీతా రాముల కళ్యాణం మహోత్సవం వేదపండితుల చే నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం అనంతరం సుమారు ఐదు వేల మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గుంటుపల్లి శ్రీనివాసరావు, చెరుకూరి రమేష్,ఏపూరి మధుసూదన్ రావు, కామ్రేడ్ వెంకటేశ్వర్లు, భవనాశి కేశవరావు పాపారావు భాస్కర్ రావు , సాయి తదితరులు పాల్గొన్నారు. కాలనీ వాసులు మరియు తుళ్లూరి కోటేశ్వరరావు నిర్మల దంపతులు వారి సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## బీరోలు గ్రామంలో ఘనంగా బిజెపి పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 6, ప్రజా జ్యోతి :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని బీరోలు, రఘునాధపాలెం, కాకరవాయి, పాతర్లపాడు ఆయా గ్రామాల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి నరేందర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ అవిద్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం మాయమాటలు చెప్పి కాలం వెళ్లదీస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్, దారముల ఉపేందర్, జిల్లా దళిత మోర్చా కార్యదర్శి నల్లగట్టు ఉపేందర్ర్, భద్రం కన్నెగంటి మధు, వెంకన్న మహేష్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చల్లా నాగులు ఆధ్వర్యంలో ఘనంగా బీజేపీ ఆవిర్బావ దినోత్సవం వేడుకల



**తల్లాడ, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి న్యూస్) :** భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు చల్లా నాగులు45 వ బిజెపి ఆవిర్భావం సందర్భంగా తల్లాడ పలు గ్రామాల్లో జండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవి రమేష్, ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు పాల్గొన్నారు. తల్లాడలోని బీజేపీ జండా దిమ్మె దగ్గర జండా ఎగరేసి మల్లారం గ్రామంలో జెండా ఆవిష్కరణ చేసి అదే గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయం నందు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల అధ్యక్షుడు నాగులు, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె కృష్ణారావు, రాయల రమేష్, చల్లా రాము, బాలాజీ నాయక్, చౌద నాగేశ్వరరావు, సంగీతం సాయిచంద్, అన్నవరపు సత్యనారాయణ, పోతురాజు అభి కటిక నరసింహారావు ఉదయగిరి రామారావు, పాల్గొన్నారు.



## సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న చావా శివరామకృష్ణ దంపతులు



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 6, ప్రజా జ్యోతి :** శ్రీరామ నవమి సందర్భంగా తిరుమలాయపాలెం మండల పరిధిలోని తిరుమలాయపాలెం కొక్కిరేణి, ఎర్రగడ్డ గ్రామంలోని రామాలయంలో ఏర్పాటు చేసినటువంటి సీతారాముల కళ్యాణ మహొత్సవానికి హాజరైన జిల్లా కాంగ్రెస్ నాయకులు, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ దంపతులు సీతారాముల కళ్యాణాన్ని విక్షించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు కర్నాటి శీను, సిరిగద్దె ఉపేందర్, తాటికొండ కిరణ్, గుగ్గిల అంబేద్కర్, షేక్ సైఫుద్దీన్, ఉన్నం సుధాకర్ రెడ్డి, మిరియాల విక్రమ్ రెడ్డి, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని యువకుడు మృతి

**కల్లూరు, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి) :** కల్లూరు పట్టణ పరిధిలో ఖమ్మం వెళ్ళే మెయిన్ రోడ్ నందు నక్షత్ర రెస్టారెంట్ సమీపంలో ఓబుల రావు బంజరు కు చెందిన భానోతు వేణు(24) ఇటీవల పెళ్లి నిశ్చయమైంది ఈనెల 11 నా వివాహం జరుగనుండగా పెళ్లి శుభలేఖలు పంచుతూ శనివారం రాత్రి బైక్ పై ముగ్గురు వ్యక్తులు ఇంటికి వెళ్తుండగా ఎదురుగా వస్తున్నా పల్సర్ బైక్ వేగంగా ఢీ కొనడంతో అక్కడికక్కడే మరణించడం జరిగింది.మిగతా ఇద్దరకి గాయాలు అయ్యాయి.విషయం తెలుసుకున్న ఎస్సై హరిత సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహిం చారు.మృతుని తండ్రి చిన్న కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# యర్రా శ్రీకాంత్ మరణం పార్టీకి తీరనిలోటు

### సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి :** సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ యర్రా శ్రీకాంత్ (62 సం.లు) ఈరోజు అనగా ఆదివారం మధ్యాహ్నం తీవ్రమైన గుండెపోటుతో మధురైలో మరణించారు. పార్టీ అఖిల భారత మహాసభలలో పాల్గొనేందుకు ప్రతినిధిగా వెళ్ళిన శ్రీకాంత్ నిన్న మధ్యాహ్నం అస్వస్థతకు గురి కావడంతో మధురైలోని అపోలో ఆసుపత్రిలో జాయిన్ చేశారు. ఈ రోజు ఆదివారం మధ్యాహ్నం తీవ్రమైన గుండెపోటు రావడంతో ఆకస్మికంగా మరణించారు. వారి మరణం పార్టీకి తీరని లోటు. కామ్రేడ్ శ్రీకాంత్‌కు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. శ్రీకాంత్ ఖమ్మం పట్టణంలో ఒక సాధారణ కార్మిక కుటుంబంలో జన్మించి విద్యార్థి దశలో ఎస్.ఎఫ్.ఐ. వైపు ఆకర్షితుడ్కె విద్యార్థి, యువజన ఉద్యమాలలో చురుకుగా పాల్గొని కీలక పాత్ర పోషించారు. గత 37 సం.లుగా కార్మికోద్యమంలో పనిచేస్తూ అనేక ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారు. ఇంటర్మీడియెట్ వరకు చదివిన శ్రీకాంత్ 1980 సం.లో సిపిఎం పార్టీలో చేరి 1991 నుండి పూర్తికాలం కార్యకర్తగా పనిచేస్తున్నారు. శ్రీకాంత్ సతీమణి యర్రా సుకన్య కూడా ఖమ్మం పట్టణ ఐద్వా నాయకురాలిగా పనిచేస్తున్నారు. రెండు సార్లు కౌన్సిలర్‌గా ఎన్నికై భర్త బాటలో ప్రజా సేవలో ఉన్నారు.

**పార్టీలో బాధ్యతలు :** కామ్రేడ్ శ్రీకాంత్ 1982%-%84 వరకు ఎస్.ఎఫ్.ఐ.లో, 1991 నుండి సి.పి.ఎం. పూర్తికాలం కార్యకర్తగా, 1995లో సి.ఐ.టి.యు. ఖమ్మం పట్టణ కార్యదర్శిగా, 2002లో పార్టీ ఖమ్మం టౌన్ కార్యదర్శిగా, 2009లో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 2011లో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా ఎన్నికై నేటికీ కొనసాగుతున్నారు. 2019లో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులుగా మొదటిసారిగా తీసుకున్నారు. తిరిగి 2021, 2025 సం.లలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో కూడా రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికైనారు.

**ఉద్యమ నేపథ్యం :** 14 సం.ల వయసులోనే ఉద్యమంలోకి రావడం జరిగింది. చంద్రబాబు ప్రభుత్వ కాలంలో అసంఘటితరంగ కార్మికులు 1300 మందిని సమీకరించి దీర్ఘకాలిక పోరాటం చేయటంవల్ల పి.ఎఫ్.లు, ఇతర సౌకర్యాలు సాధించటం జరిగింది. 2000 సం.లో జరిగిన విద్యుత్ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. ఖమ్మం గ్రైన్‌మార్కెట్‌లో కార్మికులను ఏకంచేయడంతోపాటు, వేతనాలు, ఇతర సమస్యలపై పోరాటాలు నిర్వహించి ఫలితాలు సాధించారు. పట్టణ ఇళ్ళ స్థలాల సమస్యపై 10 సం.లపాటు జరిగిన సుదీర్ఘపోరాటానికి నాయకత్వం వహించటం జరిగింది. పట్టణ పేదలకు వెంకటగిరి, కోటనారాయణపురం, సత్యనారాయణపురం తదితర ప్రాంతాల్లో ఇళ్ళ స్థలాలు, ఇళ్ల సి.పి.ఎం. పోరాట ఫలితంగా వచ్చాయి. ఆ పోరాటాలన్నింటిలో శ్రీకాంత్ పాల్గొన్నారు. 2007 భూపోరాటం, 2004లో ఖమ్మం ఎం.ఆర్.ఓ. కార్యాలయం ఎదురుగా జరిగిన 9 రోజుల ఆమరణ దీక్షలో పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయం ముందు ఇండ్ల స్థలాల కోసం 5 రోజుల పాటు దీక్షలో పాల్గొన్నారు. విద్యుత్ పోరాటంలో 21 రోజులు జైలు జీవితం గడిపారు. గ్రైన్ మార్కెట్ తరలింపును వ్యతిరేకిస్తూ అన్ని వర్గాలవారిని కలుపుకొని పోరాటాలు నిర్వహించడం ద్వారా మార్కెట్ తరలింపును తాత్కాలికంగా నిలుపుదలచేయడం జరిగింది. పట్టణంలో పార్టీ విస్తరణ, నిర్మాణంలో కీలకపాత్ర పోషించారు. శ్రీకాంత్ మరణం పార్టీకి, ప్రజా సంఘాలకు తీరని లోటని, ఆయన మరణానికి సంతాపం, కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నట్లు నున్నా తెలిపారు.

# ఎలా ఉన్నారు? బాగా చదువుకుంటున్నారా?



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఆదివారం భద్రాచల శ్రీ సీతారామస్వామి కళ్యాణానికి హాజరై తిరుగు ప్రయాణంలో సాయంత్రం 6 గంటల సమయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆకస్మికంగా వైరా మండల కేంద్రంలోని మహిళా రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించారు. మొదట విద్యార్థినిల అందరితో స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. సుమారు 500 మంది విద్యార్థినీలతో వారు సమావేశం అయ్యారు. రాత్రివేళ హాస్టల్లో డ్యూటీలో ఎవరు ఉంటారు? వారు ఎక్కడ పడుకుంటారు? డిన్నర్ టైమింగ్స్ ఏంటి? ఇప్పుడు భోజనం చేద్దామా? హాస్టల్లో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా? అంటూ విద్యార్థినీల నుంచి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ రెసిడెన్షియల్ పాఠశాలలో ఇంటర్ వరకు ఉంది కదా? రిజల్ట్స్ ఎలా వస్తున్నాయి? ఇంటర్ పూర్తి చేసిన వారు ఎటువైపు వెళుతున్నారు? మెడిసిన్ వైపు ఎంతమంది వెళ్లారు? ఇంజనీరింగ్ సైడ్ ఎంత మంది వెళ్లారు అని సిబ్బందిని ప్రశ్నించారు.

ఈ సంవత్సరం నలుగురు మెడిసిన్ కు ఎంపికైనట్టు సిబ్బంది వివరించారు. మిగిలినవారు ఇంజనీరింగ్ వైపు వెళ్లినట్టు తెలిపారు. మీ కళాశాల నుంచి బయటికి వెళ్లిన విద్యార్థుల వివరాలు నమోదు చేస్తున్నారా? విద్యార్థినిల సంఖ్యకు అనుగుణంగా క్లాస్ రూమ్స్ ఉన్నాయా? ప్రతి క్లాస్కు ఎన్ని సెక్షన్లు ఉన్నాయి అని అడిగి తెలుసుకున్నారు.

ఆ తర్వాత ఎవరైనా మాట్లాడుతారా అంటూ, విద్యార్థినిలను ఒక్కొక్కరుగా పిలిచి వారు భవిష్యత్తులో ఏ వృత్తిలో స్థిరపడాలనుకుంటున్నారు. వారి తరగతి. తల్లిదండ్రుల వివరాలను, వారి ఆర్థిక స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.

నా పేరు ప్రణవి, నేను ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్నాను. మా స్కూల్లో సౌకర్యాలు అన్ని బాగున్నాయి, భోజనం బాగుంది. ఇటీవల ఏకతా భారత్, శ్రేష్టభారత్ కార్యక్రమం నిర్వహించాము.

**డిప్యూటీ సీఎం:** ఏం అవుదాం అనుకుంటున్నావ్?

**ప్రణవి:** కలెక్టర్

**డిప్యూటీ సీఎం:** ఎందుకు

అందరికీ సహాయం చేసే అవకాశం ఉంటుందని

ఇక్కడ టీచింగ్, ఫుడ్ బాగుంది, సంతోషంగా ఉంది అని ఎనిమిదో తరగతికి చెందిన దివ్య వివరించారు.

**డిప్యూటీ సీఎం:** పెద్దయ్యాక ఏమవుదాం అనుకుంటున్నావ్

**దివ్య:** డాక్టర్

**డిప్యూటీ సీఎం:** ఎందుకు

**దివ్య:** పేదలందరికీ ఉచితంగా వైద్య సహాయం చేయాలని

ఇక్కడ వాటర్ , ఫుడ్డు, టీచింగ్ అన్ని బాగుంటాయి. హౌస్ టీచర్ విజిత బాగా చూసుకుంటున్నారు అని 8వ తరగతి చెందిన ప్రవళిక వివరించారు.

**డిప్యూటీ సీఎం:** పెద్దయ్యాక ఏం కావాలనుకుంటున్నావ్

**డాక్టర్**

**డిప్యూటీ సీఎం:** ఎందుకు

పేదవారికి సాయం చేసే అవకాశం ఉంటుందని

నా పేరు జోష్న , ఏడవ తరగతి చదువుతున్నాను

మా స్కూల్లో కల్చరల్ ప్రోగ్రామ్స్, స్పోర్ట్స్ బాగున్నాయి. ఎస్సే రైటింగ్ లో పాల్గొన్నాను. మా స్కూల్లో స్పోకెన్ ఇంగ్లీష్ స్పెషల్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నారు.

**డిప్యూటీ సీఎం:** పెద్దయ్యాక ఏం కావాలనుకుంటున్నావ్

**జోష్న:** పోలీస్ ఎస్ఐ

**డిప్యూటీ సీఎం:** ఎందుకు

**జోష్న:** సమాజానికి సేవ చేయాలనుకుంటున్నాను.

విద్యార్థినీలతో భోజనం చేసిన డిప్యూటీ సీఎం

విద్యార్థినీలతో పాఠశాల ఆవరణలో ప్రత్యేకంగా సమావేశం అయిన తర్వాత. డిన్నర్ రెడీగా ఉందా? అంతా కలిసి భోజనం చేద్దాం, పదండి అంటూ పిల్లలను వెంటపెట్టుకొని డిప్యూటీ సీఎం భోజనం చేశారు.

మెనూ పాటిస్తున్నారా? భోజనాల్లో నాణ్యత ఎలా ఉంటుంది. ఈరోజు మెనూ ఏమిటి? మీకు తెలుసా? మెనూ పాటిస్తున్నారా అంటూ విద్యార్థినీలను ప్రశ్నించారు. భోజనం నాణ్యత బాగుంటుంది, మెనూ పాటిస్తున్నారంటూ విద్యార్థిని సమాధానం ఇచ్చారు.

మెనూ ఫ్లెక్సీ ఎక్కడ పెట్టారు అంటూ ఆరా తీసి, ఫ్లెక్సీ దగ్గరకు వెళ్లి మెనూ చార్ట్ ను పరిశీలించారు. వసతులు, ఇబ్బందుల గురించి టీచింగ్ స్టాఫ్ ను అడిగి తెలుసుకున్నారు. ఎంత మంది స్టాఫ్ ఉండాలి? ప్రస్తుతం ఎంతమంది ఉన్నారు ఆకులను అడిగి తెలుసుకున్నారు.




# సీతారాముల కళ్యాణం లో పాల్గొన్న 57వ డివిజన్ కార్పొరేటర్ ఎండి రఫీదా బేగం ముస్తఫా



ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి ) ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో 57 వ డివిజన్ కార్పొరేటర్ ఎండి రఫీదా బేగం ముస్తఫా పాల్గొని పట్టు వస్త్రములు స్వామివారికి సమర్పించారు. తదనంతరం ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ హిందూ ముస్లిం భాయ్ భాయ్ నినాదంతో ఎప్పుడూ ఈ డివిజన్లోనే ప్రజలు కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి ఉండాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుడిని కోరుకుంటున్నానుని అన్నారు. శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం కార్యక్రమం అయిన తర్వాత అన్నదాన కార్యక్రమం జరిగింది అన్నదానంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సీతా రాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న తుమ్మల యుగంధర్



ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి) ఆదివారం ఖమ్మం పట్టణంలో వివిధ డివిజన్ లలో శ్రీరామనవమి సందర్భంగా లిశ్రీ సీతారాముల స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు తనయుడు తుమ్మల యుగంధర్ పాల్గొన్నరు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంత రావు, వైస్ చైర్మన్ తల్లాడ రమేష్ , నాళం సతీష్,తుపాకుల శ్రీను, దొబ్బాల సురేష్,ఎండి ఆశ్రీఫ్ ,పొలూరి రమేష్,సూర్య కుమార్, యాలనాటి కోటేశ్వరావు, కాటేపల్లి క్రాంతి కుమార్,బొమ్మ ఉదయ్,ఆర్వేపల్లి ఉపేందర్(లక్కీ), వేల్పుల రామకృష్ణ, కూరపాటి ఉదయ్ సుమన్, ఆకాష్ నాయుడు, ముఖ్య నాయకులు,కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముని కళ్యాణంలో పాల్గొన్న 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళీ దంపతులు



ఖమ్మం ప్రతినిధి ( ప్రజా జ్యోతి) స్థానిక శాంతినగర్ శ్రీ హనుమాన్ శ్రీ కోదండ సీతారామలయం శ్రీ రామనవమి సందర్భంగా చైత్ర శుద్ధ నవమి అభిజిత్ ముహూర్తంలో మధ్యాహ్న వేళలో సీతారామ కళ్యాణం భక్తుల మధ్యలో కొలహలంగా అంగరంగ వైభవం జరిగింది . ఈ కళ్యాణ మహోత్సవానికి 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళీ దంపతులు ముఖ్యఅతిథిగా పాల్గొని కళ్యాణం తిలకించారు . అనంతరం ఖమ్మం నగర కాంగ్రెస్ నాయకులు గంగిశెట్టీ శ్రీనివాస్ తల్లి గంగిశెట్టీ సీతమ్మ జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన బట్టర్ మిల్క్ వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో నాగటి చంద్రశేఖర్ , షేక్ గౌస్ , రేఖ లక్ష్మణ్ , సూరపనేని సురేష్ , వరద వెంకన్న , పొలురి నాగార్జున , మరికంటీ అనూష , పొనుగోటి స్వప్న తదితరులు పాల్గొన్నారు .

## కామ్రేడ్ యర్రా శ్రీకాంత్ మృతి కి మంత్రి తుమ్మల సంతాపం



ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు, ఖమ్మం ప్రజల కోసం అహర్నిశలు శ్రమించిన కామ్రేడ్ యర్రా శ్రీకాంత్ హఠాన్మరణం చెందడం పట్ల రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ల మంత్రి తుమ్మల నాగేశ్వరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. పేద ప్రజల సమస్యలపై పోరాటం చేయడంలో ఎల్లప్పుడూ ఆయన ముందున్నారని కొనియాడారు. ఉద్యమాల ద్వారా బడుగు బలహీన వర్గాల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారనీ గుర్తు చేశారు. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, పార్టీ కార్యకర్తలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను.